## WORLD AIDS DAY – 1.12.2022.

NSS unit of KBN College organized an AIDS awareness conference on 1.12.22(Thursday) . Dr. Samaram, who was the keynote speaker on this occasion, said that the AIDS epidemic has been plaguing the world for four decades. Millions of people have lost their lives due to AIDS in India. The youth should be fully aware of this. After being infected with HIV, its presence cannot be detected in blood tests. He said that the severity of the disease increases in three stages. By living together, there is no spread of disease. He said that this disease can be spread only through blood transfusion and sexual activities. Currently, many drugs are available to reduce the severity of AIDS disease in the body. There are people who live for a long time especially after the disease. Students should join hands to make AIDS free society. Dr. V Narayana Rao, the principal of the college who presided over the meeting said that the society is severely affected by the AIDS disease. He said that these types of diseases can be avoided by increasing awareness about the ill-effects of AIDS. Later, Dr. Samaram made the students aware of various topics through PowerPoint presentation. NSS POs Sri V Seshagiri Rao, Sri D Pawan kumar, Sri N Sambasiva rao and others participated in this programme.

# PHOTOS




AIDS Awareness programme in view of
WORLD AIDS DAY
1st DECEMBER, 2022
Organized by
SERVICE SCHEME
BBON CLUB


KBN COLLEGE
First burn like a Sun.

# అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం- డాక్టర్ సమరం




**విజయవాడ పశ్చిమ,నవంబరు 1 (వార్తాప్రభ) :** ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ వైద్యులు, ఐఎంఏ జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ జీ సమరం అన్నారు. దానికి అవసరమైన అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సును గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఎయిడ్స్ మహామ్మారి ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందన్నారు. ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి చాలా దారుణాలను సృష్టించిందన్నారు. భారతదేశంలో ఎయిడ్స్ ప్రభావంతో లక్షలాది మంది ఈ వ్యాధి బారినపడి జీవితాలను కోల్పోయారన్నారు. యువత దీనిపై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. హెచ్ఐవీ సోకిన తరువాత వెంటనే దాని ఉనికి రక్తపరీక్షల్లో కనపడదన్నారు. మూడు దశల్లో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. కలిసి జీవించటం ద్వారా వ్యాధి వ్యాప్తి ఉండదన్నారు. కేవలం రక్తమార్పిడి, లైంగిక చర్యలతోనే ఈ వ్యాధి వ్యాప్తి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎయిడ్స్ వ్యాధి తీవ్రతను శరీరంలో తగ్గించటానికి అనేక మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా వ్యాధి వచ్చిన తరువాత సైతం సుదీర్ఘకాలం జీవించి ఉన్నవారున్నారన్నారు. ప్రపంచ వ్యాపితంగా ఇప్పటి వరకూ ఎనిమిది కోట్ల మంది ఈ వ్యాధి బారిన పడ్డారన్నారు. దేశంలో ప్రస్తుతం 24 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడిన వారున్నారని చెప్పారు. సౌతాఫ్రికా వంటి దేశాల్లో ఇంకా దాని తీవ్రత దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇతర సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా దేశంలో 0.2 శాతం మాత్రమే ఉందన్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు పాటుపడాలన్నారు. కేబీఎన్ కళాశాల అనేక సామాజిక చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా కేబీఎన్ కళాశాలతో అనుబంధముందని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వలన సమాజం తీవ్రంగా ప్రభావితమవుతుందన్నారు. వ్యాధి సోకిన వ్యక్తి కుటుంబం ఆర్ధిక సమస్యలతో సతమతమై చాలా ఇక్కట్లపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన పెంచుకోవటం ద్వారా ఈ విధమైన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. అనంతరం డాక్టర్ సమరం పవర్‌పాయింట్ ప్రెజంటేషన్‌ద్వారా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు వీ శేషగిరిరావు, జే పాండురంగారావు, డీ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.